సాక్షి 24/7
తూర్పుగోదావరి సోమవారం 26-2-2018

# ప్రాజెక్టులతో పాటు ప్రయోగాలు చేయండి

- జేఎన్‌టీయూకే ప్రిన్సిపాల్ ప్రసాద్‌రాజు
- ముగిసిన ఇ-స్పార్క్స్-18 టెక్ ఫెస్ట్



ఈసీఈ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు



ఈఈఈ విదార్థులు రూపొందించిన ప్రాజెక్టు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): సాంకేతిక విద్యార్థులు ప్రాజెక్టులతో పాటు ప్రయోగాలు చేపట్టాలని జేఎన్‌టీయూకే ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీఆర్ ప్రసాద్‌రాజు అన్నారు. జేఎన్‌టీయూకే ఈఈఈ ఆధ్వర్యంలో ఎన్‌కర్సో-18, సివిల్ ఆధ్వర్యంలో సాధ-18, ఈసీఈ ఆధ్వర్యంలో ఇ-స్పార్క్స్-18 టెక్ ఫెస్ట్ ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాద్‌రాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు వాటిని ఆచరణలో ఉంచాలని, వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. వర్సిటీ ద్వారా చేపట్టిన ప్రాజెక్టులకు విలువ ఉంటుందని, కార్పొరేట్ సంస్థలను సంప్రదించి వాటిని ఆచరణలో పెట్టడానికి కృషి చేయాలన్నారు. నాణ్యత, విలువలు అవలంబించడం వల్ల జేఎన్‌టీయూ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. విద్యార్థుల మధ్య ఆలోచనలు పంచుకోవాలని తద్వారా వారి కలల సాకారానికి మార్గం ఏర్పడుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈసీఈ, ఈఈఈ, సివిల్ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.